

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 01 | మార్చి | 2023 | పేజీలు : 5


# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా, జైలు తప్పదు : ఎస్పి

**నల్లగొండ, ఫిబ్రవరి 28 (మనం ప్రతినిధి) :** జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్.పి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో ఇప్పటి వరకు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 1188 మంది పట్టుబడగా వీరిలో 453 మందిని కోర్టు లో హాజరుపరచగా 21 మందికి ఒక రోజు, 08 మందికి రెండు రోజులు, ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష మరియు జరిమానా వేస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన వ్యక్తులకు జరిమానా విధించారని వివరించారు. ఫిబ్రవరిలో మొత్తం 1188 డి.డి కేసులు నమోదు కాగా 178830/- రూపాయల జరిమాన విధించారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు , ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.




# పట్టణ అభివృద్ధిలో ప్రజాప్రతినిదులు భాగస్వాములు కావాలి

**పదేండ్ల కిందటికి నాటికి ఇప్పటికి సూర్యాపేట ఎంతో అభివృద్ధి చెందింది**

**మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి**

**రూ. 142కోట్ల రెండు లక్షల 25వేల కోట్ల పేట బడ్జెటుకు కౌన్సిల్ ఆమోదం**



**సూర్యాపేట, ఫిబ్రవరి28(మనం న్యూస్):** సూర్యాపేట పట్టణ ప్రజాప్రతినిధులు పట్టణ అభివృద్ధిలో భాగస్వాములై పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడడ్డి అన్నారు. సోమవారం స్థానిక రవి కన్వెన్షన్‌హాల్లో సూర్యాపేట పట్టణ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమకూర్చుకొని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుగు సాగాలన్నారు. ప్రతి అభివృద్ధి పనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధారపడకుండా సొంతంగా నిధులు సమకూర్చుకొని అభివృద్ధి పనులు నిర్వహించుకోవాలని సూచించారు. మున్సిపాలిటికి రావాల్సిన పన్నుల విషయంలో ప్రజాప్రతినిధులు అధికారులకు సహకరించి పూర్తిస్థాయిలో పన్నులు వసూలు అయ్యేలా చూడాలన్నారు. మున్సిపల్ అధికారులు పన్నుల వసూళ్లకు పోయిన సమయంలో ప్రజాప్రతినిదులు ఎలాంటి ఫోన్లు చేయకుండా అవసరమైతే ఇంటి యజమానులతో పన్నులు కట్టించే ప్రయత్నం చేయాలన్నారు. సూర్యాపేట జిల్లాకు కోట్ల రూపాయాల నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. బడ్జెట్‌లో పెట్టిను పనులకు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. సాధారణ సమావేశంలోని 1 అంశము మినహా మిగిలిన ఎజెండా అంశములను కూడా ఆమోదించుట జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఆడిషన్ కలెక్టర్ హేమంత్ కేశ్‌పాటిల్, మున్సిపల్ కమీషన్ పి.రామానుజులరెడ్డి, వైస్ ఛైర్‌పర్సన్ పుట్ట కిశోర్, కౌన్సలర్‌లు, మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# హాత్‌సే హాత్ అభియాన్ విజయవంతం చేయాలి

**నడిగూడెం, ఫిబ్రవరి28(మనం న్యూస్):** రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం సందర్భంగా అదే స్ఫూర్తితో రాష్ట్రంలో చేపట్టిన హాత్‌సే హాత్ అభియాన్(గడపగడపకు కాంగ్రెస్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రామాపురంలో సోమవారం రాత్రి మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకట్‌రెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ముందున్న లక్ష్యంని అందుకు అనుగుణంగా రాయపూర్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు గ్రామ, మండల, నియోజకవర్గ జిల్లా, రాష్ట్ర , జాతీయ కమిటీలలో 50శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీర్మానం చేసినట్లు తెలిపారు. కోదాడ నియోజకవర్గంలో 2రోజుల పాటు పర్యటించనున్న ఏసీసీ రాష్ట్ర ఇంఛార్జి మాణిక్‌రావు థాక్రే పర్యటన విజయవంతం చేసేందుకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి సుధీర్, గుండు శ్రీను, బిక్షపతి, సతీష్, నీలిమ, గాంధీ, రవి, శ్రీను, రవి, సోమయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారావు, వెంకటప్పరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, పుల్లారెడ్డి, పురుషోత్తం, వెంకట్‌రెడ్డి, వీరబాబు, సైదులు, విజయ్, కళింగరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట శ్రీనివాస్ లేని లోటు బీఆర్‌ఎస్ పార్టీకి తీరనిది



**పెన్‌పహాడ్, ఫిబ్రవరి28(మనం న్యూస్):** పుట్ట శ్రీనివాస్ అకాల మరణం చాలా బాధాకరం అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ పుట్ట రేణుక భర్త పుట్ట శ్రీనివాస్‌గౌడ్ ఇటీవలికాలంలో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్ట శ్రీనివాస్ లేని లోటు బీఆర్‌ఎస్ పార్టీకి తీరనిది అని అన్నారు. ఆనంతరం పోట్లపహాడ్ బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు హిమాకర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. అదే విధంగా బ్రిడ్జి అన్నారం గ్రామానికి చెందిన నకిరెకంటి రాంబాబు ఆనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నెమ్మది బిక్షం, సింగిల్ విండో ఛైర్మన్‌లు నాతల జానకిరెడ్డి, వెన్న సీతారంరెడ్డి, సర్పంచ్‌లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మీసాల రమణ, దేవయ్య, పుష్పవతి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందములు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దంతాల ఇంద్రసేనరావు, రైతుబంధు మండల అధ్యక్షులు పొదిలా నాగార్జున, గుర్రం అమృతరెడ్డి, బిట్టు నాగేశ్వర్‌రావు, నారాయణరెడ్డి, మస్తాన్, నాగార్జున, గోపి, రమేష్ ఉపాల్గొన్నారు.



# అవినీతి అహంకారంతో కేసీఆర్ ప్రభుత్వం

**తిరుమలగిరి, 28ఫిబ్రవరి(మనం న్యూస్):** రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం అహంకారం, అధిపత్య ధోరణి, అవినీతితో పాలన సాగిస్తుందని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మంగళవారం తిరుమలగిరిలో బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతో కోట్ల అవినీతికి పాల్పడ్డారని చెప్పారు. అవినితి అక్రమాలకు పాల్పడిన కేసీఆర్ ఆడబ్బులతోనే ఓట్లు కొనుగోలు చేసి మళ్లీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇప్పటికి ఆయా నియోజకవర్గాలలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు డబ్బు సంచుల డంపులను ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. తాను ఎంపీగా ఉన్నపుడే తుంగతుర్తి నియోజకవర్గం మీదుగా మూడు జాతీయర రహదారులను తీసుకొచ్చానని తెలిపారు. అవినీతి అక్రమాలలో ర్యాంకింగ్ ఇస్తే తుంగతుర్తి నియోజకవర్గం మొదటి స్థానంలో ఉంటుందని చెప్పారు. బీజేపీ చాప కింద నీరుల ప్రజల దగ్గరికి కార్నర్ మీటింగులతో కలుస్తూ ఇప్పటికే 60వేల ఓట్లు పార్టీకి ఇచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు కృషి చేశారని చెప్పారు. అవినీతి అక్రమాలు జరిగే చోటకే ఈడి, సీబీఐ అధికారులు వస్తారని చెప్పారు. టీఆర్‌ఎస్ నాయకులు చేసే ఆరోపణలు సరికాదన్నారు. ఈసమావేశంలో బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జి కడియం రామచంద్రయ్య, నాయకులు రవి, వై. దీనదయాల్, ఎం. యాదగిరి, సాయిబాబా, శంకర్, బంగారురాజు, మహేందర్, వెంకన్న, సాగర్,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి బీఎస్పీ ఘన నివాళి



**చిట్యాల, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** వైద్య విద్యార్థి ప్రీతి మృతికి కారణమైన సైఫ్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని బిఎస్పి జిల్లా మహిళా కన్వీనర్ పోకల ఎలిజబెత్, నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి నిమ్స్ ఆసుపత్రిలో ఐదు రోజులుగా మృత్యువుతో పోరాడిన వరంగల్ పీజీ వైద్యవిద్యార్థిని ధారవత్ ప్రీతి (26) మృతి చెందడం పట్ల చిట్యాల మండల కేంద్రంలో బిఎస్పి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి విద్యార్థులు, యువకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూడలిలో ప్రీతి చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాగింగ్, వేధింపులకు బలైన వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు సరైన రక్షణ లేకుండా పోతున్నదని, పీజీ విద్యార్థిని ప్రీతి ఎన్నో కలలుకని మంచి భవిష్యత్తు ఊహించుకుంటున్న తరుణంలో దుర్మార్గుల వల్ల భవిష్యత్తు పూర్తిగా దెబ్బతిన్నదని, ఎట్టి పరిస్థితుల్లో అలాంటి వారిని క్షమించకూడదని అన్నారు. ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని ఘటనకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర హోంశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిందితుడు మైనారిటీ వర్గానికి చెందినవాడు కావడంతో ర్యాగింగ్, ఆత్మహత్యాయత్నం అనే మాటలతో ఈవిషయాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని వాపోయారు.ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా ప్రభుత్వం చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, అలాగే ప్రీతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళా కన్వీనర్ మర్రి శోభ, మండల అధ్యక్షురాలు చుక్క పూజిత, మండల మేడి రాజు,బి వి ఎఫ్ మండల కన్వీనర్ ఏర్పుల నితిన్ బిఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రురాలి కుటుంబానికి రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేసిన బాల్య మిత్రులు



**హాలియా, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియా 2003-04 బ్యాచ్ రజిని మాతో పాటు పదవ తరగతి వరకు చదువుకొని పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకుని మంచి భర్త బంగారం లాంటి బాబు సంతోషంగా జీవితం సాగిపోతున్న టైంలో అనారోగ్యంతో భర్త చనిపోవడం జరిగింది కొద్దిరోజులకే తన తండ్రి క్యాన్సర్ మహమ్మారి వల్ల చనిపోయారు.ఒక్కసారిగా ఆనందంగా ఉన్న జీవితం విషాదంతో చీకటిగా మారింది.ఆమె అనుముల గ్రామానికి చెందిన రజని ప్రస్తుతం చాలా చిన్న ఇంట్లో ఉంటూ ఇంటి ముందు చిన్న డబ్బా కొట్టులో తినుబండారాలు అమ్ముతూ వాటితో వచ్చే డబ్బుతో కొడుకు,కన్న తల్లిని సాకుతూ జీవనం సాగిస్తున్నది. గ్రామానికి బాల్య మిత్రులందరికీ రాజా నీ ఇంటికి వెళ్లి వారి యొక్క కుటుంబ స్థితిగతులను తెలుసుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియ 2003- 2004 బ్యాచ్ బాల్య మిత్రులు కలెక్ట్ చేసిన డబ్బు నుండి మిగిల్చిన 50,000/- రూ.లను మంగళవారం నాడు అనుముల గ్రామంలో రజినీ ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది అనంతరం బాల్య మిత్రులు మాట్లాడుతూ ఇంకా మా ఫ్రెండ్స్ ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నది మనకు తెలియదు.అందుకే సాధ్యమైనంత తొందరగా మేము ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న మా స్నేహితులందరినీ ఆదుకునే విధంగా ముందుకు వెళ్లాలని ఉద్దేశంతోటి బాల్య మిత్రులు అందరు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని నిర్ణయించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నగేష్,వెంకట్ రెడ్డి,ప్రవీణ్ కుమార్,రవి,నాగయ్య,రాజు, మైనొద్దిన్, రాజ్ పాల్,సైదులు, నాగరాజు (జాని),చంద్రయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



**బీబీనగర్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్ అన్నారు. మండలంలోని మహదేవపూర్ గ్రామంలో మంగళవారం పౌర హక్కులపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, తహసీల్దార్ వెంకట్ రెడ్డి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి వసంత, ఉపసర్పంచ్ అనిత ప్రభాకర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెను జయప్రదం చేయాలి

### – సిఐటియు జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి..



**బీబీనగర్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం బుధవారం (నేడు) నుంచి శుక్రవారం వరకు జరిగే మూడు రోజుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో అంగన్వాడీలు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి కోరారు. మంగళవారం బీబీనగర్ లో జరిగిన బీబీనగర్ సెక్టార్ మీటింగ్ లో చంద్రారెడ్డి పాల్గొని టీచర్స్ తో కలిసి సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, ఐసిడిఎస్ కు కేంద్రం బడ్జెట్ పెంచాలని, నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో గ్రాట్యుటి చట్టాన్ని అమలు చేయాలన్నారు. టీచర్లతో సమానంగా అంగన్వాడీ ఉద్యోగులకు వేతనం, పెన్షన్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. కేంద్రం పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. బకాయిపడ్డ టిఎ, డిఎ లకు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. మూడు నెలల పీఆర్సీ ఏరియర్స్ ను వెంటనే ఇవ్వాలన్నారు. టీచర్స్, హెల్పర్స్ ల మధ్యనున్న వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలన్నారు. మినీ టీచర్స్ ను ఏలాంటి షరతులు లేకుండా మెయిన్ టీచర్స్ గుర్తించాలన్నారు. జిఓ నెం 14, 19, 8 లను వెంటనే సవరించాలన్నారు. వేసవిలో ప్రభుత్వ పాఠశాలలకు ఇస్తున్నట్లుగా వేసవి సెలవులివ్వాలన్నారు. ఎన్.హెచ్.టి.ఎస్ యాప్ ను పూర్తిగా రద్దు చేసి కేవలం పోషన్ ట్రాకర్ మాత్రమే కొనసాగించాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులందరికి ఆసరా, కళ్యాణలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు అంత్యక్రియల సందర్భంగా 50 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలన్నారు. బకాయపడ్డ ఇంక్రిమెంట్ ఇంచార్జ్ అలవెన్స్ లు చెల్లించాలన్నారు. ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలను పిల్లలకు రూ. 5, గర్భిని,బాలింతలకు రూ. 10 కి పెంచాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులతో పాటు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల జిల్లా కమిటి సభ్యులు గాడి శ్రీనివాస్, బండారు శ్రీరాములు, నాయకులు తాండ్ర సుశీల, వర్కల ధనలక్ష్మి, కట్ట భాగ్యలక్ష్మి, ఊట్కూరి హేమలత, మక్తాల మనోహర, కవిత, సునిత, హైమవతి, విజయలక్ష్మి, శోభ, ధనలక్ష్మి, సరస్వతి, వసంతపాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెరుగుతుంది




**నల్లగొండ, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో గల శ్రీ సంస్కృతి స్కూల్ నందు జాతీయ సైన్స్ డే ను మంగళవారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలకు కరస్పాండెంట్ చర్లపల్లి గణేష్ మరియు ప్రిన్సిపల్ గుంజ అలివేలు గారు సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రదర్శనలతో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెరుగుతుందని ఈ సైన్స్ డే ను ప్రతి ఏడాదికి ఒక రోజు కాకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి పాఠశాలలో నిర్వహించే నిర్వహించుకునే విధంగా ఉపాధ్యాయులకు సూచనలు చేస్తామని అన్నారు అలాగే విద్యార్థులు సుమారు 45 ప్రదర్శనలు తయారు చేశారు దర్శనం తిలకించడం జరిగింది విద్యార్థులు విద్యార్థులకు సైన్స్ పరికరాలను అందుబాటులో ఉంచి వారికి సైన్స్ పై మరింత అవగాహన కలిగేలా చూస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పోలోజు నాగేంద్రబాబు గారు భైరోజు మహేష్ గారు మరియు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది1928 ఫిబ్రవరి 28 సరిగ్గా ఇదే రోజున సివి రామన్ రాముని ఫిఫ్ట్ ను కనుగొని ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచాడని మనదేశంలో పుట్టి మనదేశంలోని చదువుకొని మనదేశంలోని పరిశోధన చేసి తన అత్యంత విశిష్ట కృషికి గుర్తింపుగా ఫిజిక్స్లో మొట్టమొదటిసారిగా నోబెల్ బహుమతిని పొందిచరిత్ర సృష్టించిన మహనీయుడు రామన్ అని నోబెల్ బహుమతి పొందిన మొట్టమొదటి శాస్త్రజ్ఞుడు రామన్ కావడం మనకు చాలా గర్వకారణమని సముద్రపు నీరు నీలిరంగులో ఉండడానికి కారణం అని గుర్తించాడని భారతదేశంలో పుట్టి భారత దేశంలో ప్రయోగాలు చేసి నోబెల్ బహుమతి అందుకున్న ఏకైక శాస్త్రవేత్త సివి రామన్ అని అన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో మిత్రులతో కలిసి సందడి చేసిన గుత్తా సుఖేందర్ రెడ్డి



**చిట్యాల, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తను చదివిన చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1969-70 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో మిత్రులతో కలిసి సందడి చేశారు. పాఠశాల విద్యార్థిగా తనతోటి చదివిన మిత్రులతో కలిసి ఆనాటి విద్యార్థి దశ అనుభవాలను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.తన స్వంత గ్రామం అయిన ఉరుమడ్లలో తన స్వగృహంలో తనతో చదివిన సహచరులకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ప్రోగ్రాం ఆయన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారికి విద్యను నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించారు.అలాగే తమ బ్యాచ్ కు చెందిన ముగురు సోదరులు మృతి చెందడంతో వారి కుటుంబ



సభ్యులకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. శాసన మండలి చైర్మన్ హోదాలో బిజీగా ఉన్న, తమలో ఒకరిగా కలిసిపోయి పేరుపేరునా పరస్పరం అందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతో గుత్తా సుఖేందర్ రెడ్డి సహచరులు అందరూ సంతోషం వ్యక్తం చేశారు.

## బస్టాండ్ ఎత్తివేస్తే ఎంతటి ఉద్యమానికైనా సిద్ధం : బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 28 (మనం న్యూస్)** :యాదగిరిగుట్టలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ను యథావిధిగా కొనసాగించాలని బంద్ లో పాల్గొన్నా బీర్ల అయిలయ్య. యదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్ కు పిలుపునిచ్చారు.ఉన్న స్థలంలోనే బస్ స్టాండ్ ను కొనసాగించాలని పిలుపునిచ్చిన బంద్ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య. బస్ స్టాండ్ కోసం అఖిల పక్షం తరపున ఎంతటి ఉద్యమానికైనా సిద్ధమని ఈరోజు అన్ని పార్టీల వారు అన్నీ షాపుల వారు ఈ బంధు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేస్తున్నారని అన్నారు.దేవస్థానం అభివృద్ధి కి సహకరిస్తే బ్రతుకులు మారుతాయని అనుకుంటే ఇప్పుడు వారి పరిస్థితి పూర్తిగా దీనంగా మారిందని అన్నారు.ఇక్కడ ఉన్న బస్ స్టాండ్ ఎత్తివేస్తే పక్కనే ఉన్న చిన్న చిన్న షాపులు,ఇల్లు,లాడ్జీలు.షాపుల వారికి జీవనోపాధి కోల్పోతున్నారని అన్నారు.ఇప్పటికే అభివృద్ధి పేరు మీద షాపులు,ఇల్లు,ఆటో కార్మికుల జీవనోపాధి కోల్పోయామని,ఇప్పుడు ఈ బస్ స్టాండ్ వల్ల పూర్తిగా నష్టపోతున్నారని అందుకే అఖిల పక్షం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి,ఈరోజు షాపులు బంద్ చేసి నిరసన తెలుపుతున్నామన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్య పరిష్కరించాలని కోరారు లేదంటే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంతటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామని బీర్ల అయిలయ్య అన్నారు.

## నేడు చిన్నరావులపల్లిలోని దేవాదాయశాఖ భూములు కౌలుకు వేలం

**బీబీనగర్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్)** : మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన భూములను రెండు సంవత్సరాలు కౌలు నిమిత్తం ఇచ్చేందుకు బుధవారం(నేడు) వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో నరెందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ఈ వేలంపాటలో పాల్గొనదలుచుకున్న వారు రూ. 3వేలు డిపాజిట్ చేయవలసి ఉంటుందని, రాని వారికి మళ్ళీ తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ వేలం పాట లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 'ప్రజా గోస బిజెపి భరోసా' శక్తి కేంద్ర కార్నర్ సమావేశం



**త్రిపురారం, ఫిబ్రవరి 28 (మనం న్యూస్)** :త్రిపురారం మండలం కామారెడ్డి గూడెం శక్తి కేంద్ర ఇంచార్జీ 'జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో 'ప్రజా గోస బిజెపి భరోసా' శక్తి కేంద్ర కార్నర్ సమావేశం కామారెడ్డి గూడెం గ్రామంలో నిర్వహించడం జరిగింది. కామారెడ్డిగూడెం, కొణతాలపల్లి, కంపాలపల్లి పోలింగ్ బూత్ ల శక్తి కేంద్ర పరిధిలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ నాయకులు గొలి మధుసూధన్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సమావేశం లో బిజెపి అధ్యక్షుడు నర్సింగ్ యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు, భూత్ అధ్యక్షులు రామలింగం, నగేష్, మరియు అశోక్ రెడ్డి,రామలింగయ్య స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి లక్ష విరాళం అందజేసిన ఎంపీపీ సుధాకర్ గౌడ్..




**బీబీనగర్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్)** : మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి తన వంతు సహాయంగా ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ మంగళవారం లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఎంపీపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నేరేల్లపల్లి ఆంజనేయులు శర్మ, ప్రధాన కార్యదర్శి తూపెల్ల సత్తిరెడ్డి, కోశాధికారి తిప్పిరిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రామావతారంలో వాహనంపై విహరించిన లక్ష్మీనరసింహుడు





గరుడ వాహన దారుడై



**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామివారు రామావతార అలంకార సేవలో హనుమంత వాహనంపై తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గర్భాలయంలో స్వామివారికి నిత్యాభిషేకాలు ఆరాధనలు నిర్వహించారు అనంతరం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా లక్ష్మీ నరసింహుడిని కోదండ రామావతార అలంకార సేవలో హనుమంత వాహనంపై విహరింప చేశారు. భక్తుడికి భగవంతుడికి మధ్య అభేద్యమైన బంధానికి ఆదర్శ పురుషుడైన రాముడు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు. అద్వితీయమైన భక్తితో జ్ఞాన స్వరూపుడైన హనుమంతుడు భక్తులకు అనుసరణీయ సన్మార్గాన్ని చూపడమే రామావతార హనుమాన్ సేవా విశిష్టత. తిరువీధుల్లో లక్ష్మీ నారసింహుడు కోదండరామావతారంలో హనుమంత్ వాహనంపై ఆసీనులై అర్చక పండిత బృందం పారాయణికులు భక్తుల గోవింద నామస్మరణ మధ్య జయ జయ ద్వారాలు మంగళ వాయిద్యాలు మేర తాళాలతో విహరించారు. స్వామివారిని దర్శించుకున్న భక్త జనం భక్తిపారవశంతో పులకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నల్లింది లక్ష్మీనరసింహాచార్యులు అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి ఈవో గీత ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం బ్రహ్మోత్సవాల పర్వంలో లక్ష్మీనరసింహుడు పెళ్లి కొడుకుగా ముస్తాబై అమ్మవారైన లక్ష్మీదేవిని పరిణయం ఆడేందుకు పెళ్లి మండపానికి వేంచేశారు. రాత్రి 8 గంటలకు పంచరాత్రాగమ శాస్త్రానుసారం లక్ష్మీనరసింహ కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించనుండగా రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం కేసీఆర్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. యాదగిరిగుట్ట యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పునర్నిర్మానం తర్వాత మొట్టమొదటి స్వామి అమ్మవార్ల కళ్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం విశ్వశాంతి లోక కళ్యాణా నిర్వహించే కళ్యాణమే శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణం అని జగద్విఖ్యాతి. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం వేదమంత్రాలతో మంగళ వాయిద్యాలు భక్తుల గోవింద నామస్మరణ విద్యుత్ దీపాలంకరణతో యాదాద్రి పులకరించింది. అధిక సంఖ్యలో భక్తులు స్థానికులు స్వామివారి కళ్యాణంలో పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటానికి బిజెపి సిద్ధం : దూడల బిక్షం గౌడ్




**చండూర్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్)** : శక్తి కేంద్రాల పరిధిలో భారతీయ జనతా పార్టీ తలపెట్టిన కార్నర్ మీటింగ్ లో భాగంగా చండూరు మున్సిపల్ కేంద్రంలో శ్రీరామ శక్తి కేంద్రం, మార్కెండేశ్వర శక్తి కేంద్రం, హనుమాన్ శక్తి కేంద్రాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నల్లగొండ పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, చిన్న పిల్లలను వీధి కుక్కలు ఆడపిల్లలను వీధి గుండాలు చంపుతున్నా బి ఆర్ యస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడడం లేదని విమర్శించారు. సబ్బండ వర్గాలను మోసం చేసిన టి ఆర్ యస్ ని ప్రజలు నమ్మరని పేరు మార్చి బి ఆర్ యస్ పేరుతో మళ్లీ మోసం చేయడానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. ప్రతి శక్తి కేంద్రం పరిధిలో బూత్ కమిటీలను పటిష్టం చేసి స్థానిక సమస్యల పరిష్కారం కోసం సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ పార్టీ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి, శక్తి కేంద్రం ఇంచార్జి కొత్తపాటి సతీష్ ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కోమటి వీరేశం, కౌన్సిలర్ గుంటి వెంకటేశం, మున్సిపల్ పార్టీ ఇంచార్జి, జిల్లా కార్యదర్శి దర్శనం వేణు కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల వెంకన్న, లింగయ్య యాదవ్, రషీద్, బిజిలి యాదయ్య, చంద్రమౌళి, వెంకటశం, యువమోర్చ అధ్యక్షులు సోమ శంకర్, మాదగోని స్వామి, మన్నెం ప్రవీణ్, వేముల పవన్, హరీష్, కారింగు రాజు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

**చండూర్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్)** : ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్ బహుళా జాతి కంపెనీలకు అనుకూలమైన బడ్జెట్ అని సిపిఎం మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శిలు మొగుదాల వెంకటేశం, జెర్రిపోతుల ధనంజయ గౌడ్అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో, నిరసన చేపట్టి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నివేదికను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 44 కార్మిక చట్టాలను, నాలుగు కోట్లుగా విభజించి కార్మికులకు నష్టం చేసే విధంగా, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉందనివారు అన్నారు. గతంలో రైతు చట్టాలకు వ్యతిరేకంగా, రైతులు ఢిల్లీలో పోరాటం చేస్తే మోడీ ప్రభుత్వం దిగివచ్చి మద్దతు ధరల చట్టం పార్లమెంట్లో ప్రవేశపెడతామని రాతపూర్వకంగా రాసి ఇచ్చిన హామీ ఏమైందని వారు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలనివారు అన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానం కాకులను కొట్టి, గద్దలకు వేసినట్లుగాసంపన్నులకు సబ్సిడీ రూపంలో కంపెనీలకు కట్టబెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కమిటీ సభ్యులు చిట్టి మల్ల లింగయ్య,కొత్తపల్లి నరసింహ, కొత్తపల్లి వెంకన్న,బొమ్మరగోని కుమార్,జెర్రిపోతుల లింగమ్మ, సరస్వతి, చిరంజీవి,సుమన్,శేఖర్,నాగరాజు,శ్రీనుతదితరులు పాల్గొన్నారు.



## వరి పొలాలు సందర్శించిన ఏఓ సైదా

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 28 (మనం న్యూస్)** : మాడుగులపల్లి మండలం పరిధి గండ్రవారిగూడెం గ్రామంలో (ఏవో ) సైదా రైతుల పొలాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ వరిలో అగ్గి తెగులు, ఖండం తులసి పురుగు ఉధృతి ఎక్కువ ఉందని దాని నివారణకు 1,ట్రైసిలేజోలు (120 గ్రామ్ /ఎకరా ) 2,క్యాజుగామైసిన్ (500 ఎంఎల్ /ఎకరా ) 3 ఐసోప్రోథియోలిన్ (250 ఎంఎల్/ ఎకరా ) అగ్గి తెగులు నివారణకు కార్టపహైడ్రోక్లోరైడ్ (50 ఎస్పి (300 జీఆర్ /ఎకరా) క్లోరాంత్రినిపోలే (60 ఎంఎల్ /ఎకరా ) కాండం తొలుచు కు వాడు కోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,సత్యనారాయణ రెడ్డి , రైతులు హాజరయ్యారు .

## కోటమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన జయవీర్‌రెడ్డి

**హాలియా, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** నాగార్జున సాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్‌అధ్యక్షుడు కసిరెడ్డి నరేష్... అమ్మ గారు కసిరెడ్డి కోటమ్మ గారు మరణించడం జరిగింది.కుందూరు జయవీర్ రెడ్డి పూలమాల



వేసి నివాళులర్పించారు, వారివెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. భాస్కర్ నాయక్, మండల గౌరవ సలదారుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి,నల్గొండ జిల్లా యూవజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్ ,పగడాల నాగరాజు,త్రిపురారం గ్రామ ఉపసర్పంచ్ పి బి శ్రీనివాస్ యాదవ్,బిట్టు రవి కుమార్,గట్టు యాదగిరి, బైరెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సైన్స్ దినోత్సవం

**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** నాగార్జున సాగర్ వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ ఆధ్వర్యంలో సివి రామన్ పుట్టిన రోజు



పురస్కరించుకొని సివి రామన్ ఎఫెక్ట్ అంతర్జాతీయంగా ఖ్యాతి చెందినదని, అంతర్జాతీయ స్థాయిలో సివి రామన్ చేసిన ప్రయోగాలు భారత దేశ కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల సిబ్బంది సిబ్బందెతరులు పాల్గొన్నారు

## బీబీనగర్ రైల్వే స్టేషన్ లో రిజర్వేషన్ కౌంటర్ సేవలు కొనసాగించాలి..



**బీబీనగర్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో నిలిపివేసిన రిజర్వేషన్ కౌంటర్ సేవలను తిరిగి ప్రారంభించాలని కోరుతూ మంగళవారం కొండమడుగు గ్రామానికి చెందిన ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ కనకబోయిన రాజమల్లేశ్ ఆధ్వర్యంలో రైల్వే డిఆర్ఎం ఆద్యాకుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.

## పౌర హక్కులపై అవగాహన సదస్సు

**హుజూర్‌నగర్ ,ఫిబ్రవరి28, మనం న్యూస్‌:** భారత రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన హక్కులపై మండల పరిధిలోని అమరవరం గ్రామంలో మంగళవారం అవగాహ ణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు



శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ... సమాజంలో అందిరికి సమాన అవకాశాలు ఉంటాయని కులమత వర్గ బేదాలు లేకుండా ఉండాలన్నారు. కుల వివక్షత లేని సమాజాన్ని రూపొందించుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కులమతాలు లేకుండా అందరూ సమానంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, ఎస్ఐ కట్టా వెంకట్‌రెడ్డి, ఆర్ఐ సూర్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి సైదులు, వార్డు మెంబర్లు, ఆశ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## కరాటేతో ఆత్మరక్షణ సాధ్యం: జడ్పీటీసీ ప్రవీణ

**చింతపల్లి ఫిబ్రవరి 28(మనం న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరికి కరటే ఆత్మరక్షణగా ఉపయోగపడుతుందని నల్గొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ చైర్మన్, జడ్పీటీసీ సభ్యురాలు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డిచింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్‌లు అన్నారు. చింతపల్లి



మండల కేంద్రంలోని కస్తూరిబాయి పాఠశాల్లో రాష్ట్ర స్థాయి కరాటే ఆర్హత పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి పత్రాలను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు కోర్కెలు నేరవేర్చినప్పుడే మంచి గుర్తింపు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సభ్యులు కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, సీమర్ల శ్రీనుయాదవ్, ఆరేకంటి మురలి, ఎస్‌వో.వాసవి, మండల విద్యాధికారి గురువారావు, పీఈటీ వరలక్ష్మీ, కరాటే మాస్టర్ సురేష్, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**పాలకీడు,ఫిబ్రవరి28,మనంన్యూస్‌:** జాన్‌పహడ్ దర్గా గ్రామపంచాయితీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జెడ్పీటీసీ మాలోత్ బుజ్జిమోతీలాల్ నాయక్ అన్నారు. మంగళవారం జాన్‌పహడ్ దర్గా గ్రామపంచాయితీ పరిధిలో రూ. 13లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఎంపీపీ భూక్య గోపాల్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఏన్ఆర్ఈజీఎస్ నుండి రూ. 8లక్షలు, జిల్లా పరిషత్ చైర్మన్ దీపికయుగంధర్ సహకారంతో రూ. 5లక్షల ఎన్ఆర్ఈజీఎస్ మంజూరైన నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మండలంలో మౌలిక వసతుల సమస్యల షరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమావత్ గౌరిరాజు, ఎంపీటీసీలు బానోత్ విజయవెంకటి, కవితనీమానాయక్, బెట్టేతండా సర్పంచ్ మాలోత్



మోతీలాల్‌నాయక్, దర్గా పూజారి జానీబాబా, నాయకులు రాములు, నాగరాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**హుజూర్‌నగర్,ఫిబ్రవరి28,మనంన్యూస్‌:** పట్టణంలోని ఎండీఆర్ పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలతో వారికి ఇష్టమైన విషయంలో స్వతహగా వివిధ రకాల సైన్స్ పరికరాలను తయారు చేసుకుని పాఠశాలలో ప్రదర్శించారు. ఈ సైన్స్‌ఫెయిర్‌ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శాంతకుమారి, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్‌రెడిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... 1928 ఫిబ్రవరి28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న సందర్భంగా జాతీయ స్థాయిలో సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రదర్శనలు ప్రదర్శించి వాటి



ఉపయోగాల గురించి వివరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎన్. భూపాల్‌రెడ్డి, జేవివి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామాంజనేయులు, కార్యదర్శి సైదులు, సీఆర్పి రమేష్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# టైలరింగ్ వృత్తిదారులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

### – టైలర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎస్‌కే. బాజీఉల్లా
### – ఘనంగా ప్రపంచ టైలర్స్ డే

**హుజూర్‌నగర్,ఫిబ్రవరి28,మనంన్యూస్‌:** ప్రపంచ టైలర్స్ డే దినోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్ టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని గాంధీపార్కు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిత జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టైలర్స్ యూనియన్ జిల్లా యూనియన్‌నాయకులు ఎస్‌కే. బాజీఉల్లా మాట్లాడుతూ..... టైలరింగ్ వృత్తిదారులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, దర్జీలను ఆదుకునేందుకు ప్రభుత్వం సడ్సిడి రుణానలు అందించాలని, మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయాలన్నారు. దర్జీలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు అందించాలని, పెన్షన్లను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి కోలపూడి డేవిడ్, మామిడి శ్రీరాములు,



సత్యనారాయణ, సతీష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వెంకన్న, రామకృష్ణ, సాగర్, కోటయ్య, సోములు, రమేష్, రామరావు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం

### – చైర్మన్‌గా దొంతగాని లక్ష్మమ్మ
### – వైస్‌చైర్మన్ ముడెం రామలింగారెడ్డి

**హుజూర్‌నగర్,ఫిబ్రవరి28,మనంన్యూస్‌:** హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియమిస్తూ మంగళవారం రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ శాఖ నుండి జీవో విడుదలైంది. హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దొంతగాని లక్ష్మమ్మ, వైస్



చైర్మన్‌గా ముడెం రామలింగారెడ్డి, డైరెక్టర్లుగా మాలోత్ భక్ష్యనాయక్, పిడమర్తి అంజయ్య, యరసాని రామనర్సమ్మ, ఎస్‌కే. దస్తగిరి, సూరంశెట్టి హనుమంతరావు, జనిగ వెంకటేశ్వర్లు, చింతల వెంకటేశ్వర్లు, బుస్సా వెంకటయ్య, పెండెం వీరయ్య, నిమ్మల వెంకటేశ్వర్లు, ఎస్‌కే. మతీన్, కే. చన్నారెడ్డిలను నియమించారు. త్వరలో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం ఉంటుందని అధికారులు తెలిపారు.

## బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**చింతపల్లి ఫిబ్రవరి 28(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్) కొండపై వెలసిన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 9 నుంచి 14 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.........తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాలభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఈ నెల 10 తేదిన శ్రీపద్మవాతీ సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం, 12న తేరు(అంత్యంత వైభవంగా నిర్వహించడానికి కమిటీ వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయకమిటీ ఛైర్మన్ మల్లోజు జగన్ చారి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాస భాస్కర్, ఛైర్మన్ కాశగోని యాదయ్య, ధర్మకర్తలు మాస మంజుల, అండేకార్ హరిప్రసాద్, రాచమళ్ల కార్తీక్, బాదేపల్లి నిరంజన్ గౌడ్, ఆకుతోట నరసింహ, జిట్ట జగదీష్, పాల్గొన్నారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శం



**గరిడేపల్లి ,ఫిబ్రవరి 28, మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు -2వ విడత కార్యక్రమాన్ని మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయని కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 8సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల నుండి వద్దుల వరకు ఎటువంటి దష్టిలోపం ఉన్న ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు శస్త్రచికిత్స, కళ్ళా అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటివెలుగు శిభిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండీవో వనజ, సర్పంచ్ వీరస్వామి, ఎంపీటీసీ పకాల పరమేష్, నాగూల్‌మీరా, ఉపసర్పంచ్ భాస్కర్, మండల వైద్యాధికారి నరేష్, పంచాయితీ కార్యదర్శి రామూర్తి, నాయకులు గుర్వయ్య, హుస్సేన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పశుగ్రాసానికి రెక్కలు : ఇబ్బందులో రైతన్నలు



**చింతపల్లి ఫిబ్రవరి 28(మనం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు శ్రమటోడ్చి పండిస్తున్న వరి పంటకు అధికగిట్టుబాటు ధర లభిస్తోంది. ప్రధానంగా పశువుల మేత కోసం వరిగడ్డి, సోప్పకు మార్కెట్లో చాలా డిమాండ్ ఉంది.చింతపల్లి మండలంలోని శాయిరెడ్డి గూడెం, కుర్మపల్లి, మోద్గులమల్లేపల్లి, పి.కే.మల్లేపల్లి తక్కళ్లపల్లి, చాకిలిశేరుపల్లిఉమ్మాపురం, ఘడియాగౌరారం, వింజమూర్, నెల్వాలపల్లి, నసర్లపల్లి, తదితర గ్రామాల్లో పశుగ్రాసానికి రెక్కలువ చ్చాయి.దీంతో రైతులు గ్రాసం కోసం రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం, కందూకుర్, శేరిగూడ, మంగల్‌పల్లి,తుర్కయాంజల్ తదితర గ్రామాల నుంచి పశుగ్రాసాన్ని ట్రాక్టర్‌కు రూ.4000-5000 వరకు డబ్బులు వెచ్చించికొనుగోలు చేస్తున్నారు. వ్యవసాయాశాఖాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పశుగ్రాసాన్ని రైతులకు అందుబాటులో ఉండేందకు ధరలు ఏర్పాటు చేసి రైతు సమస్యలను పరిష్కారించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## రాఘవపురంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం



**తిరుమలగిరి, ఫిబ్రవరి28(మనం న్యూస్):** మండలంలోని రాఘవపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో 2వ విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత మంగళవారం ప్రారంభించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మాకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో అందత్వ నివారణ కోసం వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఉచిత మందులు కళ్ల అద్దాలు అందిస్తున్నారని చెప్పారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సీహెచ్‌వో బిచ్చునాయక్, ధరవత్ మహేష్, క్యాంపు డాక్టర్ సమతరాణి, రాజేందర్, సూపర్‌వైజర్ రామచంద్రు, సంద్యారాణి, పంచాయతీ కార్యదర్శి సరళ, రజిత, యశోద, ఏల్లేష్, ఆశకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

## గొర్రెల మేకలకు నట్టల నివారణ మందులు తప్పనిసరి..



**నాగారం, ఫిబ్రవరి28(మనం న్యూస్):** గొర్రెల, మేకలకు నట్టల నివారణ మందులు తప్పనిసరిగా వేయించాలని ఈటూర్ గ్రామ సర్పంచ్ పేరాల సరితయాదగిరి అన్నారు. ఆనంతరం మండల పశువైద్యాధికారి బత్తుల రవి మాట్లాడుతూ మండల పరిధిలోని ఈటూర్ గ్రామంలో మంగళవారం 3767 గొర్రెల, మేకలకు నట్టల నివారణ మందులును పంపిణి చేసినట్లు తెలిపారు. గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును వేయించడం వలన జీవాలు ఆరోగ్యంగా పెరగడంతో పాటు సంతాన ఉత్పత్తి వృద్ధి చెందుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎల్ఎస్ఏ లైవ్ స్టాక్ అసిస్టెంట్ మురళి, మధుసూధన్, సంపత్, గొర్రెల మేకల పెంపకందారులు తదితరులు పాల్గొన్నారు.

# మలుపులు ప్రమాద పిలుపులు

### ....రహదారిపై సూచికలు-జీబ్రా క్రాసింగ్ గుర్తులు లేక ఇబ్బందులు



**చింతపల్లి ఫిబ్రవరి 28(మనం న్యూస్):** హైదరాబాద్-నాగార్జునాసాగర్ రాష్ట్ర ప్రధాన రహదారిపై ఆర్అండ్‌బీఅధికారులు ప్రమాద నివారణకు సంబంధించిన సూచికలు-బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఎంతో మందిఅమయాక ప్రజలు గాయాలపాలవుతున్నారు. రెండు జిల్లాల కూడలి ప్రముఖ విద్యా వ్యాపార కేంద్రంగా దినదినాభివృద్ధి చెందిన చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్) నుంచి-పోలేపల్లిరాంనగర్, మధనాపురం, కుర్మేడ్...వింజమూర్, చింతపల్లి నుంచి కొండమల్లేపల్లి మీదుగా సాగర్ వరకు రహదారిపూర్తిగా మూలమలుపులతో ఉంది. నిత్యం ఈ రహదారి గుండా ఉద్యోగస్థులు, వ్యాపారస్థులు, ప్రయాణికులుతమ గమ్యస్థానాల కోసం ప్రయాణిస్తుంటారు. రాత్రి వేళ్లలో రహదారిపై జీబ్రాక్రాసింగ్ గుర్తులు, ప్రమాదనివారణకు సంబంధించిన సూచిక బోర్డులు(నిలుపుదల కట్టడాలు) స్పీడ్ బ్రేక్స్ కోసం ఏర్పాటు చేయలేదు. దీంతో వాహనచోధకులు అతివేగంతో ప్రయాణిస్తూ ప్రమాదాల భారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులుక్షేత్రస్థాయిలో స్పందించి వెంటనే రహదారిపై నివారణకు సంబంధించిన సూచికలు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతులు ఆయిల్‌ఫామ్ పంట సాగుపై దృష్టిసారించాలి



**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి28(మనం న్యూస్):** రైతులు అయిల్‌ఫామ్ పంట సాగుపై దృష్టిసారించాలని మండల వ్యవసాయ అధికారి ఆర్. శశిధర్‌రెడ్డి, ఉద్యానవనశాఖ అధికారి శ్రవంతిలు అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురంలోని రైతు వేధిక నందు వ్యవసాయశాఖ మరియు ఉధ్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం, అయిల్‌ఫామ్ పంట యొక్క అవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ పంట ఎకరానికి 57మొక్కలు వేయవచ్చని కేవలం ఒక ఆయిల్‌ఫామ్‌కు రూ. 20చొప్పున అందిచబడుతుందన్నారు. ఆయిల్‌ఫామ్ పంటలలో ఎకరాతో అంతరపంటల సాగు మరియు ఎరువుల నిమిత్తం ఎకరానికి రూ. 4200/- చొప్పున 4సంవత్సరాల పాటు 16800/- నగదు బదిలీ ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేయడటం జరుగుతుందన్నారు. బిందు సేద్యం పథకం ద్వారా అర్హులైన రైతులకు 80శాతం నుండి 100శాతం రాయితిపై విలువైన బిందుసైద్య పరికరాలను అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ఎన్. సత్యం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దర్జీ కళాకారుల దినోత్సవం



**తుంగతుర్తి, ఫిబ్రవరి28(మనం న్యూస్):** దర్జీల సమస్యలను తమ ద్వారా ఎమ్మెల్యే గాదరి కిశోర్ దృష్టికి తీసుకెళ్లి కేవలం కుట్టు మిషన్లనైన ఉచితంగా కల్పించాలని మండల దర్జీలసంఘం అధ్యక్షుడు యనగందుల గిరి స్థానిక బీఆర్ఎస్ మండల నాయకులను కోరారు. మంగళవారం ప్రపంచ దర్జీ కళాకారుల దినోత్సవం సందర్బంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి స్థానిక పద్మశాలి భవనంలో నిర్వహించిన దర్జీల సమావేశంలో మాట్లాడారు. మనిషికి కావాల్సిన కూడు గుడ్డ గూడు అందులో రెండవ దాన్ని అందంగా మలిచేవాడే దర్జీ అలాంటి దర్జీకి ఆదరణ లేకపోవడం బాధకరమన్నారు. టైలరింగ్ షాపులకు విద్యుత్ ఛార్జీలలో రాయతీలు కల్పించాలని సబ్సిడీ ద్వారా బ్యాంకు రుణాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, టైలర్స్ సంఘం గౌరవ అధ్యక్షులు రహీం, ప్రధాన కార్యదర్శి కస్తూరి గోపి, కోశాధికారి సోమవెంకన్న, ఉపాధ్యక్షులు సురేష్, సభ్యులు పాల్గొన్నారు.

# గురుకులంలో ఘనంగా సైన్స్ దినోత్సవం



**తుంగతుర్తి, ఫిబ్రవరి28(మనం న్యూస్):** విజ్ఞానంతో కూడిన విద్య వల్లనే విద్యార్దుల మేధాశక్తి ప్రజ్వరిల్లి బావిభారత పౌరులను తీర్చిదిద్దుకోగలమని మండల పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపల్ నీలారాణి అన్నారు. మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సివిరామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆనంతరం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈమేరకు సీవిరామన్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్దులు సైన్స్‌పై పట్టు సాధించాలని సూచించారు. విద్యార్దుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి సైన్స్‌ఫేర్ చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈసందర్బంగా విద్యార్దులు చేసిన వివిధ రకాల నమోనాలను ప్రదర్శించి అవి పనిచేసే విధానాన్ని అందరికి వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వేణుగోపాల్, షేక్ సలీ, రమాదేవి, స్వరూప, రజిని, బింగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.